జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం | 19 | జులై | 2026 ◆ పేజీలు : 5



## వేంసూరు మండల శివారు ప్రాంతాల్లో కరోనా కేసులు నమోదు

**ఆందోళన లో మండల ప్రజలు**

వేంసూరు జూలై 18 ప్రజా జ్యోతి ఇంతకుముందు కరోనా చేసిన కథ అంతా ఇంత కాదు కరోనా అంటే జనాలు చాలా భయపడుతున్నారు ఎంతోమంది కరోనా వ్యాధికి మృతి పొందారు కొంతమంది కరోనా నుండి కోలుకొని అయ్యో దేవుడా అంటూ ప్రాణాలు కాపాడుకున్నారు మొత్తానికి కరోనా చేసిన నష్టం అంతా ఇంతా కాదు ప్రపంచ దేశాల సైతం కరోనా ముందు తలవంచారు ఆర్థిక విపత్తు జరిగింది ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగాయి మొత్తానికి ప్రపంచం ప్రజానీకం కరోనా నుండి విముక్తి పొందారు కాసంత ఊరట తీసుకున్నారు ఉన్నటువంటి పిడుగు పడినట్టుగా వేంసూరు మండల శివారు ప్రాంతంలో కరోనా కేసులు నమోదయితున్నాయి. తిరువూరు పట్టణానికి చెందిన బాలికకు కరోనా పాజిటివ్ వచ్చింది . వివరాలు చుసినట్టయితే ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలానికి చెందిన 13 ఏళ్ల బాలిక జ్వరంతో విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడ వైద్యులు



ఆమెకు ఆర్టిపిసిఆర్ టెస్ట్ చేసి ఆమెకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయిందని వెల్లడించారు. అనంతరం ఆమెను కోవిడ్ వార్డుకు

మిగతా 2 లో...

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలి**

**వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పార్కింగ్ ప్రణాళిక రూపొందించాలి**

**అంజనాపురంలో ముఖ్యమంత్రి పర్యటన సభా ప్రాంగణాన్ని, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను

మిగతా 2 లో...





## వర్షాలు తక్కువ... రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి

**శాస్త్రవేత్తల సూచనల ప్రకారం సాగు విధానాలు మార్చుకోవాలి**

**కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రూ.4.61 కోట్లతో ప్రగతి పనులకు శంకుస్థాపన.. చెక్కుల పంపిణీ**

పాలేరు ఆర్.సీ జూలై18 ప్రజా జ్యోతి ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రైతాంగం సాంప్రదాయ సాగు మొండిపట్టు వీడి, మారుతున్న ప్రకృతి సవాళ్లకు అనుగుణంగా అప్రమత్తం కావాలని, అధిక నీటి వినియోగం ఉండే పంటల జోలికి వెళ్లకుండా, తక్కువ నీటి అవసరాలతో చేతికొచ్చే ప్రత్యామ్నాయ మెట్ట పంటల వైపే దృష్టిసారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో మంత్రి,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండల పర్యటనలో భాగంగా మంత్రి, పలు చోట్ల శంకుస్థాపనలు చేశారు. మల్లాయిగూడెంలో రూ. 2.52 కోట్లతో పెరికసింగారం ఎన్ఎస్పీ కెనాల్ నుంచి భగవాన్ తండా మీదుగా మల్లాయిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. అనంతరం కోక్యా తండాలో రూ. 1.69 కోట్లతో లింగారం తండా నుంచి లోక్యా తండా ఎన్ఎస్పీ కాలువ వరకు నిర్మించే బీటీ రోడ్డు పనులకు, అగ్రహారంలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ

మిగతా 2 లో...

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమీక్ష

కల్లూరు జూలై 18 ప్రజా జ్యోతి 116–సత్తుపల్లి ఎస్సీ శాసనసభ నియోజకవర్గ ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ 2026 కార్యక్రమం పురోగతిపై శనివారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నమోదు అధికారి, సబ్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం అమలు తీరును సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల నమోదు అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితాను పారదర్శకంగా



తప్పులు లేకుండా రూపొందించేందుకు చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కార్యక్రమం అమలుకు

మిగతా 2 లో...

## గ్రామీణ నేపథ్యం నుండి ప్రపంచ స్థాయికి

**'ధర్మగీత' అధినేతలు పోతునూక శ్రీనాథ్, రాంప్రసాద్ స్ఫూర్తి దాయక ప్రయాణం**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి సాధించాలనే సంకల్పం, నిరంతర శ్రమ,సమాజానికి ఏదైనా చేయాలనే తపన ఉంటే భౌగోళిక సరిహద్దులు ఎన్నడూ అడ్డంకి కావని నిరూపిస్తున్నారు ఖమ్మం జిల్లాకు చెందిన యువ కిరణం, ప్రముఖ విద్యావేత్తలు పోతునూక శ్రీనాథ్, రాంప్రసాద్. ఒక సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి,నేడు అంతర్జాతీయ స్థాయి విద్యను,అవకాశాలను తెలుగు



రాష్ట్రాల విద్యార్థులకు అందిస్తూ ఆయన సాగిస్తున్న ప్రస్థానం ఎందరో యువతీయువకులకు ఆదర్శంగా నిలుస్తోంది.వ్యవసాయ కుటుంబం నుండి అంతర్జాతీయ శిఖరాలకు ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వ్యవసాయ కుటుంబీకులు,శ్రమజీవులైన పోతునూక మధుసూదన్ రావు – సుజాత, పోతునక నాగేశ్వరరావు (లేటు) జ్యోతి దంపతుల ద్వితీయ కుమారుడు



మిగతా 2 లో...

# వర్షాలు తక్కువ.. రైతులు మెట్ట పంటల వైపు దృష్టి సారించాలి





(మొదటి పేజీ తరువాయి...)

భవనానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా సంక్షేమ చెక్కుల పంపిణీ జరిగింది. మండల వ్యాప్తంగా 66 మందికి కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 111 మంది బాధితులకు రూ. 35.16 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఇప్పటికే 'రైతు భరోసా' అందించి అన్నదాతలకు అండగా నిలిచామని స్పష్టం చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం అత్యంత ఆవశ్యకమని అన్నారు.ప్రజాప్రభుత్వం పేదవారికి అండగా పనిచేస్తున్నదని మంత్రి తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల జారీ చేశామన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు త్వరలో ఇస్తామని, మూడో, నాలుగో విడతల ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయని మంత్రి అన్నారు. రైతు భరోసా ఎకరాకు 6 వేలు రైతుల ఖాతాల్లో జమచేశామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతుల కల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి శ్రీనివాస్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరు మండల శివారు ప్రాంతాల్లో కరోనా కేసులు నమోదు

(మొదటి పేజీ తరువాయి...)

తరలించి వైద్యం అందిస్తున్నారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి జ్వరం లాంటి అనారోగ్య సమస్యలతో ఉంటే కోవిడ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు కోరుతున్నారు. ఈ తిరువూరు పట్నం మండలానికి దరిదాపుగా ఉంది కాబట్టి వేంసూరు మండల ప్రజలు కూడా ఈ కరోనా కేసు గురించి చాలా ఆందోళన లో ఉన్నారు మొత్తానికి వర్షాకాలం జ్వరాలు వచ్చినట్లయితే కచ్చితంగా కరోనా టెస్టు చేయించుకోవాలని వైద్యులు చూసిస్తున్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమీక్ష

(మొదటి పేజీ తరువాయి...)

సంబంధించిన పలు సూచనలు చేయగా, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల నమోదు అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ బ్రహ్మేశ్వర్, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ షేక్, కౌన్సిలర్లు, మండలం ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ నేపథ్యం నుండి ప్రపంచ స్థాయికి

(మొదటి పేజీ తరువాయి...)

పోతునూక శ్రీనాథ్, ప్రథమ కుమారుడు పోతునూక రాంప్రసాద్ జన్మించారు. చిన్ననాటి నుంచే చదువుపై ఎంతో మక్కువ, అంతకుమించి కొత్త విషయాలను అన్వేషించాలనే జిజ్ఞాస ఆయనలో బలంగా ఉండేది.పల్లెటూరి వాతావరణంలో, మట్టి వాసనల మధ్య పెరిగిన పోతునూక రాంప్రసాద్ .. తన కన్నవారి కష్టాన్ని చూస్తూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలనే పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించారు.

అక్షర క్రమం: పల్లెటూరు నుండి మహానగరాల వరకు శ్రీనాథ్, రాంప్రసాద్ లు విద్యాభ్యాసం ఒక క్రమశిక్షణతో కూడిన ప్రయాణంలా సాగింది.

ప్రాథమిక విద్య: తన సొంత గ్రామంలోని ప్రభుత్వ,స్థానిక పాఠశాలలో ప్రాథమిక అక్షరాలను దిద్దారు. గ్రామీణ వాతావరణంలో పునాది బలంగా పడటంతో ఉన్నత ఆశయాలకు ఇక్కడే బీజం పడింది.

ఇంటర్, డిగ్రీ చదువులు: ఉన్నత చదువుల కోసం పట్టణ ప్రాంతాలకు చేరుకుని ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యను విజయవంతంగా పూర్తి చేశారు.

ఇంజనీరింగ్ విద్య: సాంకేతిక రంగంపై ఉన్న ఆసక్తితో నగరానికి చేరుకుని ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు.ఇంజనీరింగ్ చదువుతున్న సమయంలోనే ప్రపంచ గమనాల పట్ల,అంతర్జాతీయ విద్యా విధానాల పట్ల ఆయన పూర్తి అవగాహన పెంచుకున్నారు.జర్మనీ దేశంపై మక్కువ – ఆశయ సాధన

ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత, ప్రపంచంలోనే సాంకేతిక పరిజ్ఞానానికి,పరిశోధనలకు మారుపేరైన జర్మనీ దేశంపై శ్రీనాథ్ కి ప్రత్యేక మక్కువ ఏర్పడింది.జర్మనీ వెళ్ళాలి, అక్కడ ఉన్నత విద్యా ప్రమాణాలను ఒంటబట్టించుకోవాలి, ఆ విజ్ఞానాన్ని స్వదేశానికి తీసుకురావాలనే బలమైన తపన ఆయనను నిరంతరం వెంటాడింది. ఎన్నో సవాళ్లను అధిగమించి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని జర్మనీలో అడుగుపెట్టడమే కాకుండా,అక్కడ ఉన్నత చదువులు చదివి, అక్కడి సంస్కృతి,భాష,సాంకేతికతపై పూర్తి పట్టు సాధించారు.

ధర్మగీత ఇన్స్టిట్యూట్' స్థాపన: విజ్ఞానాన్ని భారతదేశానికి చాటాలనే సంకల్పం

జర్మనీలో స్థిరపడి సంపాదించడం కంటే, తాను నేర్చుకున్న అంతర్జాతీయ విజ్ఞానాన్ని, జర్మన్ భాషా నైపుణ్యాలను మన దేశ యువతకు అందించడమే ధ్యేయంగా శ్రీనాథ్ భారతదేశానికి తిరిగి వచ్చారు.ఈ ఉదాత్తమైన ఆశయంతో హైదరాబాద్ మహానగరంలో "ధర్మగీత ఇన్స్టిట్యూట్" ను స్థాపించారు.

ఈ సంస్థ ద్వారా:

జర్మన్ భాషా శిక్షణ: అత్యంత సులభమైన పద్ధతుల్లో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన జర్మన్ లాంగ్వేజ్ కోర్సులను (A1 నుండి C1 స్థాయి వరకు) అందిస్తున్నారు.

వీసా మార్గదర్శకత్వం: జర్మనీ వెళ్లాలనుకునే విద్యార్థులకు,నిపుణులకు వీసా ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, సరైన గైడెన్స్ ఇస్తున్నారు.

ఉపాధి అవకాశాలు: జర్మనీలో ఉన్నత విద్య , ఫ్రీ ఎడ్యుకేషన్ అవకాశాలు, ఉద్యోగ అవకాశాల పై స్పష్టమైన అవగాహన కల్పిస్తూ ఎందరో కెరీర్‌కు బంగారు బాటలు వేస్తున్నారు.సాధారణ విద్యార్థులకు సైతం అంతర్జాతీయ విద్యను, జర్మనీ అవకాశాలను అందుబాటులోకి తేవడమే 'ధర్మగీత' ముఖ్య ఉద్దేశం అని చెప్పిన పోతునూక శ్రీనాథ్, రాంప్రసాద్

ఖమ్మం పట్టణానికి 'ధర్మగీత' సేవలు: సొంత గడ్డపై మమకారం

హైదరాబాద్‌లో విజయవంతంగా ఇన్స్టిట్యూట్ నడుపుతున్నప్పటికీ,శ్రీనాథ్, రాంప్రసాద్ చూపు ఎప్పుడూ తన సొంత జిల్లా అయిన ఖమ్మం వైపే ఉంది.మహానగరాలకే పరిమితమైన ఇలాంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణను,తమ సొంత ప్రాంత ప్రజలకు, విద్యార్థులకు, తమ కు ఆదరించిన అభిమానులకు అందుబాటులోకి తేవాలని ఇరువురు నిర్ణయించుకున్నారు.అందులో భాగంగానే, ఖమ్మం పట్టణంలో కూడా "ధర్మగీత ఇన్స్టిట్యూట్" నూతన శాఖను స్థాపించడానికి శ్రీనాథ్ రాంప్రసాదులు సర్వ సిద్ధం చేస్తున్నారు. ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు జర్మన్ భాష నేర్చుకోవడానికి హైదరాబాద్ లేదా బెంగళూరు వంటి సుదూర నగరాలకు వెళ్లకుండా, సొంత ఊర్లోనే తక్కువ ఖర్చుతో,ప్రపంచ స్థాయి శిక్షణ పొందేలా ఈ కేంద్రం మార్గదర్శకంగా నిలవనుంది.గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయికి పల్లెటూరి నైపథ్యం నుండి ప్రయాణాన్ని ప్రారంభించి, గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన పోతునూక శ్రీనాథ్, రాంప్రసాదులు ప్రస్థానం అద్వితీయం. గ్రామీణ విద్యార్థుల్లోని ప్రతిభను గ్లోబల్ వేదికలపై నిలబెట్టాలనే తపనను ఖమ్మం జిల్లా మేధావులు,ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎంతగానో అభినందిస్తున్నారు. రాబోయే రోజుల్లో 'ధర్మగీత ఇన్స్టిట్యూట్' ద్వారా మరెంతో మంది తెలుగు విద్యార్థులు జర్మనీలో స్థిరపడి,దేశ కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని ఇరువురు అధినేతలు ఆకాంక్షిస్తున్నారు.

DHARMAGITA
GERMAN LANGUAGE & ABROAD SERVICES

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఆదేశించారు. వైరా నియోజకవర్గం కొణిజెర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లు సభా ప్రాంగణం,హెలిప్యాడ్,పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం పరిశీలించి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్రతి గ్యాలరీకి స్పష్టమైన గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని, వీఐపీ పాస్‌లను అవసరానికి మించి జారీ చేయరాదని స్పష్టం చేశారు. సభా వేదికను సుమారు 100 మంది బరువును తట్టుకునే విధంగా నిర్మించాలని, అయితే ప్రోటోకాల్ ప్రకారం డయాస్‌పై సీట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మినిట్ టు మినిట్ కార్యక్రమ షెడ్యూల్ ను ముందుగానే సిద్ధం చేసి, ప్రతి శాఖ అదే ప్రకారం బాధ్యతలు నిర్వహించేలా చూడాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు శాఖ అత్యంత పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రాకపోకల మార్గాలు,పార్కింగ్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు.మీడియా,అధికారులు,వీఐపీలువీవీఐపీలకు వేర్వేరు ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలని,సభా ప్రాంగణంలో అవసరమైన బారికేడింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వ వాహనాలు, వీఐపీ వాహనాలు, ఇతర వాహనాలకు వేర్వేరుగా పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు.గోద్రెజ్ సంస్థ తరపున కార్యక్రమంలో ప్రసంగించే ప్రతినిధి వివరాలను ముందుగానే ఖరారు చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఆడియో,వీడియో ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వీడియోతో పాటు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వీడియోలను కార్యక్రమంలో ప్రదర్శించే అంశాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు.ప్రారంభోత్సవ సభకు హాజరయ్యేవారందరికీ స్పష్టంగా కనిపించేలా అవసరమైన ఎల్ ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణను జిల్లా పంచాయతీ అధికారి నిరంతరం పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి, మంత్రులకు అందించే ఆహార నాణ్యతను ఆహార తనిఖీ అధికారి స్వయంగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు.కార్యక్రమానికి అవసరమైన సురక్షిత త్రాగునీటినీ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యనిర్వాహక ఇంజనీర్ సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రోటోకాల్‌కు అనుగుణంగా వైద్యులు,పారామెడికల్ సిబ్బంది,అత్యవసర వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అవసరమైన వైద్య పరికరాలు సిద్ధంగా ఉండేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమం అంతటా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా తగినంత ఇంధనంతో స్టాండ్‌బై జనరేటర్లను కూడా సిద్ధంగా ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులతో అన్ని శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ తమకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, పోలీసు అధికారులు,ఆర్ అండ్ బి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి, డీపీఓ రాంబాబు, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సింగరేణి సుసి ఇన్ఫ్రా కంపెనీ వద్ద తీవ్ర ఉద్రిక్తత

- బ్లాస్టింగ్ వల్ల ఇబ్బందులు పడుతున్నామని బీసీ కాలనీ వాసుల ఆవేదన
- కూలీనాలీ చేసుకుని జీవిస్తున్నాం... హాస్పిటల్ కి డబ్బులన్నీ ధారపోస్తున్నాం
- మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి హామీతో నిరసన కార్యక్రమం విరమణ



**సత్తుపల్లి జూలై18(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గలగుట్ట సత్తెమ్మ బీసీ కాలనీలో సుమారు 70 కుటుంబాలు కొన్ని సంవత్సరాల నుంచి జీవనం సాగిస్తున్నారు. సింగరేణి ఓసి.. 2 విస్తరణలో భాగంగా బీసీ కాలనీకి ఆనుకొని సుశీ ఇన్ఫ్రా కంపెనీ బ్లాస్టింగ్ చేస్తుండటంతో, విపరీతమైన దుమ్ము ,ధూళి వస్తున్నాయి. బ్లాస్టింగ్ తోటి ఇండ్లు కూడా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. శనివారం తెల్లవారుజామున కాలనీవాసులు మొత్తం సుమారు వందమంది ట్రాన్స్పోర్ట్ అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఉద్యమం చేస్తున్న పట్టించుకోవటం లేదని, రెండు,మూడు రోజులకు ఒకసారి హాస్పిటల్ కి వెళ్లి చూపించుకునే పరిస్థితి వస్తుందని, కూలి,నాలి చేసుకొని జీవనం సాగిస్తున్నామని, వచ్చిన డబ్బులు హాస్పటల్ ఖర్చు చేయాలంటే బాధగా ఉందని, మా సమస్యను తీర్చేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని, ఉద్యమాన్ని ఉధృతం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు,సింగరేణి అధికారులు వచ్చి ఎంత సముదాయించినా మాట వినకుండా ఉద్యమాన్ని ఎక్కువగా చేశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి మీ అందరికీ డబల్ బెడ్ రూములు కట్టించి అప్పచెప్తాతానని,పూర్తి హామీ ఇవ్వడంతో ఉద్యమాన్ని ఆపేసినారు. సింగరేణి పై పోరాటం చేసిన వారిలో పాస్టర్ కరుణ తేజ, పప్పు అప్పారావు, రాజు ,వీరన్న సురేష్,వెంకన్న,రాఘవ, మహిళలు పాల్గొన్నారు.

## డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి సభ్యుడిగా తడికమళ్ల యోబు







**సత్తుపల్లి జూలై18(ప్రజా జ్యోతి )**మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం బండ్లగూడలోని నవచేతన విజ్ఞాన సమితి గిరి ప్రసాద్ భవన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన డీహెచ్‌పీఎస్ తెలంగాణ రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల,అనంతరం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన కామ్రేడ్ తడికమళ్ల యోబును రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యోబు మాట్లాడుతూ, రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, అంటరానితనం,సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా,దళితులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికకు సహకరించిన, సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా పేరెంట్స్ మీటింగ్



**చింతకాని జులై 18 ప్రజాజ్యోతి :**మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని శనివారంఉదయం 10 గంటలకు పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ప్రతి విద్యార్థిని క్రమం తప్పకుండా పాఠశాలకు పంపుతూ,వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, క్రమశిక్షణ, పరిశుభ్రత, పాఠశాల అభివృద్ధి,మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు.తల్లిదండ్రులు కూడా పలు సూచనలు చేసి పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి మేడం,ఉపాధ్యాయులు ప్రీతం సార్,పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు వేముల మాధవరావు,తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సెల్ కంప్యూటర్ విద్యను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బనిగండ్లపాడు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు శనివారం ఎక్సెల్ కంప్యూటర్ విద్య కార్యక్రమాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు సర్పంచ్ బలుసుపాటి జయరాజు, ప్రధానోపాధ్యాయులు జంగా గురునాథరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం మనిషి ఒక దైనందిన జీవితంలో కంప్యూటర్ యొక్క ఉపయోగం చాలా ఎక్కువ వ్రాయుట కొరకు లెక్కించుట కొరకు బోధన్ తో పాటు ప్రతి రంగంలో కంప్యూటర్ వినియోగం అనివార్యంగా మారిందని అన్నారు ఒక పవర్ ఫుల్ స్ప్రెడ్ షిట్, సాఫ్ట్వేర్ విద్యార్థుల ప్రాజెక్టులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి, ఉప సర్పంచ్ వేమిరెడ్డి రామిరెడ్డి, శీలం వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు చిన్నప్ప, సాంబయ్య, స్వాతి, లక్ష్మి, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలపై సిడిపిఓ ఆకస్మిక తనిఖీ



**కల్లూరు, జూలై 18: ప్రజా జ్యోతి** కల్లూరు మండల పరిధిలోని యజ్ఞ నారాయణపురం వెన్నవల్లి గ్రామపంచాయతీలలో ఉన్న ఐదు అంగన్వాడీ కేంద్రాలను శనివారం సిడిపిఓ నిర్మల జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ విద్యార్థుల హాజరును నమోదు ప్రకారం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య లక్ష్మి పథకం కింద మెనూ ప్రకారం వంటలు నిర్వహించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. కేంద్రాలలో అర్హులైన లబ్ధిదారులందరినీ నమోదు చేయాలని స్టాక్ రికార్డులను పరిశీలించి నిర్వహణపై ఆరా తీశారు. గర్భిణులు బాలింతలు చిన్నారుల తల్లులు తప్పనిసరిగా పౌష్టికాహారం వినియోగించేలా అవగాహన కల్పించాలని టీచర్లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో చంద్రుపట్ల సెక్టార్ సూపర్వైజర్ సుజాత, వెన్నవల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి వెంకటేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు కరుణ, జ్యోతి ఝాన్సీ, కమల, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టండి రెహనా కమల్



**సత్తుపల్లి జూలై18(ప్రజా జ్యోతి)** పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి,ప్రజలకు మరింత సేవ చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ అన్నారు. శనివారం మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం పట్ల వర్షాభావ పరిస్థితులు లేకపోవడంతో, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేసి క్యాచ్ ది రైన్ దీని ద్వారా నీటి నిల్వలు పెరుగుతాయని, భూగర్భ జలాలు అడుగంటకుండా ఉంటాయని,ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ ద్వారా 25% రాయితీ ఇచ్చేందుకు ప్రతి వార్డులో పబ్లిసిటీ,మైకు ద్వారా పబ్లిసిటీ చేయాలని ఆదేశించారు. పచ్చదనాన్ని మెరుగుపరిచేందుకు వనమహోత్సవం పై దృష్టిసారించి,మొక్కలు నాటాలని, వాటి ప్రాముఖ్యతను వివరించారు. వర్షాకాల దృష్ట్యా సీజనల్ వ్యాధుల బారిన మున్సిపల్ ప్రజలు పడకుండా ఉండేందుకు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడ కూడా డ్రైనేజీ కంప్లైంట్ రాకూడదని, బ్లీచింగ్, దోమల నివారణ, యాంటీ లార్వా ఉపయోగించి దోమలను అభివృద్ధి చెందకుండా,ప్రత్యేక చొరవ చూపాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మేనేజర్ శ్రీనివాస్, ఏ.ఈ సురేష్, టిపిబిఓ కిరణ్, ఆర్ ఐ దిలీప్ కుమార్, సీనియర్ అకౌంటెంట్ యనమాల సుజాత, మెప్మా కోఆర్డినేటర్ ప్రసాద్, సూపర్వైజర్ దాసరి బాబురావులు ఉన్నారు.

## దివ్యాంగులకు మంజూరైన వాహనాలను పంపిణీ చేయండి

- వయోవృద్ధుల, దివ్యాంగుల జిల్లా అధికారిణి వేడుకోలు



**నేలకొండపల్లి, జూలై 18 ప్రజాజ్యోతి:**జిల్లాలో దివ్యాంగులకు మంజూరైన స్కూటీలను వెంటనే వంజూరు చేయాలని టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య కోరారు. దివ్యాంగుల మరియు వయోవృద్ధుల అధికారిణి ప్రమీల ను సంఘం ప్రతినిధులు శనివారం కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పాలేరు నియోజకవర్గంలో దివ్యాంగులకు 23 స్కూటీలు మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా... నేటికి పంపిణీ చేయలేదని వాపోయారు. జిల్లాలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల పోస్టుల ను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జిల్లా దివ్యాంగుల వేల్ఫేర్ కమిటి డైరెక్టర్ లేక సమస్యలను చెప్పుకునే అవకాశం లేకుండా ఉందన్నారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. తమ పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారిణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు నజీర్, కె.సురేష్, జిల్లపల్లి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రామారావు, మల్లేల రమాదేవి, బిందు రమాదేవి పాల్గొన్నారు.

## కే బి జి బి కళాశాలలో అడ్మిషన్లు

- ఎస్ ఓ, ఝాన్సీ సౌజన్య



**కారేపల్లి, జూలై 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల కళాశాలలో వివిధ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయనున్నట్లు కళాశాల ఎస్ఓ. ఝాన్సీ సౌజన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఏడవ తరగతిలో మూడు సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి, ఎంపీసీ గ్రూపులలో రెండేసి సీట్ల చొప్పున ఇంగ్లీష్ మీడియంలో ఖాళీలు ఉన్నాయి. అర్హులైన విద్యార్థులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని వచ్చి కళాశాల పని దినములలో అడ్మిషన్లు పొందగలరని ఆమె పేర్కొన్నారు.

## భైరవునిపల్లి గంగమ్మ ఆలయంలో చోరీ

- హుండీ పగలగొట్టి రూ.50 వేలు అపహరణ!





**నెలకొండపల్లి, జూలై 18 ప్రజా జ్యోతి :**మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో ఘోరం జరిగింది. స్థానిక గంగమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ హుండీని ఎత్తుకెళ్లి, అందులోని నగదును దోచుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే... శుక్రవారం రోజు ఆలయ అర్చకులు పూజలు ముగించుకుని గర్భగుడికి తాళాలు వేసి వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో వచ్చిన గుర్తుతెలియని దొంగలు, గర్భగుడి తలుపుల తాళాలను కట్టర్లతో కట్ చేసి లోపలికి ప్రవేశించారు. అనంతరం ఆలయంలో భక్తులు కానుకలు సమర్పించే హుండీని బయటకు మోసుకెళ్లారు.పొలం వెంబడి ఉన్న నిర్మానుష్య దారిలోకి హుండీని తీసుకెళ్లిన దుండగులు, అక్కడ దానిని పగలగొట్టారు. అందులో భక్తులు సమర్పించిన కానుకలు, నగదు కలిపి సుమారు రూ.50,000 వరకు అపహరించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.శనివారం తెల్లవారుజామున పొలం పనుల నిమిత్తం వెళ్తున్న ఓ రైతుకు దారిలో పగలగొట్టి ఉన్న హుండీ కనిపించింది. దీంతో దిగ్భ్రాంతికి గురైన సదరు రైతు వెంటనే గ్రామస్థులకు సమాచారం అందించాడు. ఆలయం వద్దకు చేరుకుని చూసిన గ్రామస్థులు, తాళాలు కట్ చేసి ఉండటం గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ రాంసింగ్ శనివారం ఉదయాన్నే దేవాలయం మరియు హుండీ పడేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. కేసు నమోదు ప్రక్రియను ప్రా రంభించారు. ఈ దొంగతనంపై ఆలయ కమిటీ ప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ప్రశాంతంగా ఉండే భైరవునిపల్లిలో ఇలా దైవసన్నిధిలోనే చోరీ జరగడంతో భక్తులు, గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

- సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు
- సహజ మరణానికి 5 లక్షల నష్ట పరిహారం పెంచాలి
- సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోతు నరేష్
- జూలై 20న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి
- బిల్డింగ్ రంగం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా (బుజ్జి మేస్త్రి)

**బోనకల్, జులై 18(ప్రజా జ్యోతి ):**భవన నిర్మాణ కార్మికులకి 55 సంవత్సరాలు నిండిన వారికి నెలకు 6000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు స్కాలర్షిప్లు గృహవసతి, అడ్డాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సహజ మరణానికి నష్టపరిహారం 5 లక్షలకు పెంచాలని, గత ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డు సెస్సు నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని, ఇతర పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జూలై 20న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. భవిష్యత్తులో పోరాటాల కాలమని కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ రంగం మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ ఖాదర్ బాబా ( బుజ్జి మేస్త్రి ), బంధం గోవర్ధన్, మేస్త్రులు ఎస్కే మేరా, గుంటి శీను, పరస గాని శీను, భూక్యా శీను, చిన్న సైదా, జంపాల సాంబ, వెంకటేశ్వర్లు, షేక్ గౌస్, సునావత్ శ్రీను, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన





**నేలకొండపల్లి, జూలై 18 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పర్యటించారు. మండలం లోని కోరట్లగూడెం లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కోనాయిగూడెం లో నందిగామ బ్రాంచి కెనాల్ పై హైలెవల్ వంతెన నిర్మా ణంకు శంఖుస్థాపన చేశారు. సదాశివాపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంను ప్రారంభించారు. మండలం లోని మోటాపురం, రాజేశ్వరపురం, అనాసాగారం, గువ్వలగూడెం తదితర గ్రామాలలో పలువురు కుటుంబాలను పరామర్శించారు. టీడీపీ కి చెందిన ఆరెగూడెం పంచాయతీ సర్పంచ్ వడ్డె విశాల మంత్రి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మంత్రి వారికి కండువా కప్పి సాదారంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఇందిరమ్మ ఇళ్ల ను అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి మంజూరు చేస్తామని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తుంబూరు దయాకర్రెడ్డి, మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, మేకల వెంకటేశ్వర్లు, బొందయ్య, భద్రయ్య, పెంటమళ్ల పుల్లమ్మ, తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, కుమ్మరి నాగమణి; కర్ల ఆశోక్, ఆనం వెంకటరెడ్డి, బోయిన కొండలు, వడ్లమూడి నర్సయ్య, కొత్తపల్లి నవీన్, కస్తాల నాగరాజు, గుంజులూరి మనోజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా రాష్ట్రస్థాయి చెస్ పోటీలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల ప్రాంగణంలో నిన్నటి నుండి నిర్వహించబడుతున్న రాష్ట్రస్థాయి చెస్ పోటీలు రెండవ రోజుకూ డా దిగ్విజయంగా కొనసాగాయి. ఈ పోటీలను యస్.బి.ఐ.టి.కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ, సర్వజ్ఞ అండ్ రెసోనెన్స్ ఛైర్మన్ నాగేంద్ర కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజర్ టి. వీరయ్య కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ,చెస్ వంటి మేధో క్రీడలు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం,సహనం,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ టోర్నమెంట్ నందు ప్రతి ఆటగాళ్ళకి రేటింగ్ అందిస్తూ విజేతలుగా నిలిచిన నలుగురు ఆటగాళ్ళకు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలిపారు.ఈ పోటీల ముగింపు వేడుక రేపు నిర్వహించి విజేతలను ప్రకటిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్‌కుమార్,అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, విద్యార్ధులు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో బనిగండ్లపాడు గ్రామంలో చైల్డ్ ఫ్యూచర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది పిల్లలకి శనివారం నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్దేశించి విద్యతోపాటు సామాజిక అవగాహనతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుకుంటూ సమాజానికి భావిభారత పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలుసుపాటి జయరాజు పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి గ్రామ ఉప సర్పంచ్ వేమిరెడ్డి రామిరెడ్డి అద్దంకి నానయ్య థామస్ నంద్రు పురుషోత్తం కూరపాటి మోక్షరాణి జాన్ బలుసుపాటి రాజేష్ కీర్తి ఫ్రాంచెస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె జనాల గుండె చప్పుడై

- పచ్చని పొలాల గూటికి చేరిన పొంగులేటి



**పాలేరు ఆర్. సీ జూలై 18 ప్రజా జ్యోతి** పచ్చని చేలల్లో వరి నాట్లు వేస్తూ పల్లె ప్రగతికి ప్రాణం పోస్తున్న శ్రమజీవుల చెంతకు పాలేరు ఆత్మీయ బంధువు కదిలివచ్చారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా మల్లాయిగూడెం ముగించుకుని మార్గమధ్యంలోని లింగారం తండా, జుజ్జులరావ్ పేట గ్రామ శివార్ల మీదుగా కోక్యా తండాకు వెళ్తున్న క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అక్కడ శ్రమిస్తున్న మహిళా కూలీలను చూసి తన కాన్వాయ్‌ను ఆపి వాహనం దిగారు. హోదాల సరిహద్దులు వీడి, నిరాడంబరంగా నేరుగా ఆ పల్లె పడతుల వద్దకు వెళ్లి వారి కష్టసుఖాలను, అవసరాలను ఎంతో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి పేదవారికి రాజకీయం లేని 'ఇందిరమ్మ ఇళ్ల' వెలుగులు అందిస్తామని, ఉచిత కరెంట్, సంక్షేమ పథకాల తోడుంటామని ఆయన ఇచ్చిన భరోసా, ఆ పల్లె జనాల ముఖాల్లో కొండంత ఆనందాన్ని, కొత్త నమ్మకాన్ని నింపింది.

## విద్యుత్ సమస్యలపై సర్పంచ్ వినతి



**కారేపల్లి, జూలై 18, ప్రజా జ్యోతి:**సింగరేణి మండలం దుబ్బ తండ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో అవసరమైనచోట కొత్త కరెంటు స్తంభాలు ఒరిగిన వాటిని సరిచేయాలని, లూజ్ అయిన తీగలను గుంజి విద్యుత్కు అంతరాయం లేకుండా చేయాలని డి ఈ, ఏఈలకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విద్యుత్ అధికారులు త్వరలోనే సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి. పొంగులేటి






**పాలేరు ఆర్.సీ జూలై 18 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, ప్రజలకు వీటి ఫలాలు త్వరితగతిన అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.కూసుమంచి క్యాంపు కార్యాలయంలో శనివారం పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పురోగతిపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి మంత్రి, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి, నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ నిర్మాణ, మౌళిక వసతుల పనులను ఇంజనీరింగ్ శాఖల వారీగా సమీక్షించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్ని పనులు మంజూరయినది, వాటిలో ఎన్ని పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభమయ్యాయి, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయి,సాంకేతిక లేదా ఇతర కారణాల వల్ల ఇంకా టెండర్ కాని పనులు ఎన్ని ఉన్నాయి అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు నిలిచిపోయిన పనులకు అడ్డంకులను తొలగించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ లేదన్నారు. నిర్దేశిత గడువు లోపల పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించాలని మంత్రి తెలిపారు.అభివృద్ధి పనులు వేగంగా సాగాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చాలా ముఖ్యమని మంత్రి అన్నారు. అధికారులు ఒకరితో ఒకరు చర్చించుకుంటూ, ఎక్కడైనా సమస్యలు ఎదురైతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు.ప్రజాదర్బార్ సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చింది, ఎన్ని పరిష్కారం అయింది, ఇంకనూ ఎన్ని పెండింగ్ లో ఉన్నది అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో పూర్తిగా రీ సర్వే ప్రక్రియకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలేరు నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా రూపుదిద్దుకోవాలని మంత్రి అన్నారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, నియోజకవర్గ ఎంపీడీవోలు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కే కే కమిటికి తెలంగాణ ఉద్యమ కారుల వినతులు

- ♦ 20 వేలు పెన్షన్, 250 గజాల ఇళ్ల స్థలం, హెల్త్ కార్డు ఇవ్వాలని



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** హైదరాబాదులోని తెలంగాణ అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల ఉద్యమకారుల కోసం కేకే కమిటీ నిర్వహించిన సమావేశానికి హాజరై పలు డిమాండ్లతో వినతి పత్రం ఇవ్వడంతోపాటు చర్చల్లోపాల్గొని పలుసూచనలు చేయటం జరిగింది.ఉద్యమకారులకు ఎలాంటి నిబంధనలు లేకుండా, కాలయాపన చేయకుండా తక్షణమే తెలంగాణ స్వాతంత్రసమరయోధులుగా గుర్తించి, 20 వేల పెన్షన్, 250 గజాల స్థలం తోపాటు ఇంటి నిర్మాణంకోసం 10 లక్షలు , హెల్త్ కార్డు ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని గాజుల రవికుమార్, రజినీ కాంత్, సంతోష్ యాదవ్, తాళ్లపల్లి మురళి చర్చల్లో పాల్గొని కమిటీ సభ్యులతో చర్చించడం జరిగింది.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానా విధించిన న్యాయమూర్తి

- ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేసిన 46 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులలోని వాహనదారులకు ఒక్కొరికి 10 వేల రూపాయల చొప్పున నాలుగు లక్షల అరవై వేల రూపాయల జరిమానా విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి బి.నాగలక్షి తీర్పు చెప్పారు.ఖమ్మం ట్రా ఫిక్ ఇన్ స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు,ప్రాణనష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూ చించారు.ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి,సురక్షితమైన రహదారి ప్రయాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**మధిర ప్రజా జ్యోతి** నేటి యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ మధిరలో యువజనోద్యమం ఏఐవైఎఫ్ కి పూర్వ వైభవం కోసం కృషి చేస్తాం అన్ని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బెజవాడ.రవిబాబు పిలుపునిచ్చారు.ఆగస్టు 4వ తేదీన మధిర ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీస్ లో జరిగే ఏఐవైఎఫ్ మధిర రూరల్,పట్టణ మహాభను జయప్రదం చేయలనీ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల.రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధోజు శ్రావణ్ లు పిలుపునిచ్చారు.స్థానిక మధిరలోనీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో ఏఐవైఎఫ్ మధిర రూరల్&పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారంనిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు అయి వారి హక్కులను మర్చిపోతున్నారని, ఉద్యోగాల సాధనకై పోరాడాలని వారు అన్నారు.యువత చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలనీ మధిరలో యువజనోద్యమం ఏఐవైఎఫ్ కి పూర్వ వైభవం కోసం కృషి చేస్తాం అన్ని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు బెజవాడ.రవిబాబు పిలుపునిచ్చారు.ఆగస్టు 4వ తేదీన మధిర ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీస్ లో జరిగే ఏఐవైఎఫ్ మధిర రూరల్,పట్టణ మహాభను జయప్రదం చేయలనీ వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రహీమ్ ,ఏఐవైఎఫ్ మండల,పట్టణ నాయకులు సాయి,రాజేష్,నరేష్,సురేష్ పాల్గొన్నారు.




## లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ



**నేలకొండపల్లి, జులై 18 ప్రజా జ్యోతి:** ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నేలకొండపల్లి మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన భూక్య శంకర్ నాయక్ లబ్ధిదారులకు శనివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరట్ల గూడెం గ్రామంలో చెక్కులు పంపిణీ చేశారు. మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి చేతుల మీదుగా లబ్ధిదారులు ఆర్థిక సహాయం చెక్కులను అందుకున్నారు.రాధా కృష్ణమూర్తి... మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యం చేపించుకొని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమంది పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు.ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూక్య గోబ్రియ నాయక్, భూక్య సితియా నాయక్, పలువురు ప్రజాప్రతినిధులు,వివిధ మండలాలకు చెందిన నాయకులు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

- ప్రభుత్వం ఉద్యమ నాయకులని విస్మరించవద్దు.
- సమస్యలపై వినతిపత్రం సమర్పించిన మెడికల్ జేఏసీ నాయకులు



**కారేపల్లి, జూలై18, ప్రజా జ్యోతి:** హైదరాబాద్‌లోని తెలంగాణ అమర జ్యోతి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు పాల్గొని,గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా ఉద్యమ కారులను గుర్తించాలని వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిటికి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు,అనంతారపు వెంకటాచారి సమర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అర్హులైన ఉద్యమకారులందరికీ పారదర్శకంగా గుర్తింపు కల్పించి,వారికి ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు, గౌరవం అందేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి పోలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ గురించి అవగాహన కల్పిస్తున్న అధికారులు

**వేంసూర్ జూలై 18 ప్రజా జ్యోతి** ఎస్ ఐ ఆర్ అంటూ ఏంటో అర్థం కాని ప్రజలు అధికారులు అవగాహన కోసం కృషి చేయుట ఇది ప్రతి గ్రామంలో జరుగుతుంది ఎస్ ఐ ఆర్ అంటే అసలేంటో అర్థం కాని ప్రజలు అధికారులను అడుగుతున్నారు అధికారులు చాలా చక్కగా వివరిస్తూ ఒక పౌరుడికి ఒకే ఓటును కలిగి ఉండాలి రెండు ఓట్లు ఎవరికి ఉండకూడదనే గొప్ప ఆలోచన తో పకడ్బందీగా నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో అధికారులు చాలా బిజీగా ఉన్నారు. వారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఓటు గురించి ద్వంద్వ ఓటు విధానం అరికట్టలనే ఉద్దేశంతో పని చేస్తున్నారు మొత్తానికి ఈ కార్యక్రమం ఇప్పుడు ఇంటింటికి చేరింది అందరికీ అర్థమైంది అందరికీ అవగాహనా కల్పించింది దీనికోసం సర్పంచ్లు కూడా కృషి చేస్తున్నారు గ్రామాల్లో బిఎల్వోలు వార్డు మెంబర్లు అనేకమంది సర్ కార్యక్రమంలో పనిచేస్తున్నారు. ఇంకా 10 15 రోజులు ఈ కార్యక్రమం కొనసాగించడంలో చాలా వరకు పూర్తయింది ఇంకేమన్నా చిన్న చిన్న సమస్యలు ఉంటే ఈ వారం పది రోజులు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలియచెప్తున్నారు ప్రతి గ్రామంలో సర్పంచ్లు దీనికి చాలా సహకరిస్తున్నారు

